
Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




సంపుటి-01 | సంచిక-101 | హైదరాబాద్ | 24-12-2023 | ఆదివారం | పేజీలు:8 | వెల:4/-

## హైదరాబాద్ బారీలో అగ్ని ప్రమాదం

### గుడిమల్కాపూర్ అంకుర ఆసుపత్రిలో ఘటన



తెలంగాణ వీణ,హైదరాబాద్:
హైదరాబాద్‌లో అగ్ని ప్రమాదాల వార్తలు కలకలం రేపుతున్నాయి. రెండు రోజుల కిందట జరిగిన అగ్ని ప్రమాదం ఇంకా మరువక ముందే.. తాజాగా గుడిమల్కాపూర్‌లోని అంకుర ఆసుపత్రిలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఆసుపత్రి ఉన్న ఆరు అంతస్తుల భవనం మొత్తం మంటలు వ్యాపించాయి. దీంతో ఒక్కసారిగా స్థానికులు భయాందోళనకు గురయ్యారు. తొలుత ఆరో అంతస్తులో మొదలైన మంటలు క్రమంగా మొదటి అంతస్తు వరకు వ్యాపించాయి. అగ్ని కీలలకు సమీపంలో ఉన్న భవనాల్లోని వారు కూడా హడలి పోయారు. సమాచారం

2

## మేడారం జాతరకు జాతీయ హెూదా కల్పించాలి

### భారత రాష్ట్రపతికి వినతిపత్రం అందజేసిన మంత్రి సీతక్క

### మంత్రి సీతక్కకు చీరను బహూకరించిన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

తెలంగాణ వీణ, ములుగు:
భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి దనసరి సీతక్క మర్యాదపూ ర్వకంగా కలిసి ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి తెలంగాణ రాష్ట్ర, ములుగు జిల్లా, తాడ్వాయి మండలం, మేడారం గ్రామంలో జరుగు సమ్మక్క - సారలమ్మ తల్లుల గిరిజన జాతర ఆసియా ఖండంలోనే జరిగే అతిపెద్ద గిరిజన జాతర అని, అట్టి గిరిజన



జాతరకు దేశం నలుమూలల నుండి కోటిన్నరకు పైగా భక్తులు వచ్చి దర్శనం చేసుకుంటారని, అలాంటి గిరిజన జాతర అయిన మేడారం జాతరకు జాతీయ

2

# రూ.5 లక్షల యాక్సిడెంటల్ పాలసీ



- రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం
- 4 నెలల క్రితం భవనం పై నుంచి పడి మరణించిన స్విగ్గి డెలివరీ బాయ్ కుటుంబానికి రూ. 2 లక్షల ఆర్థిక సాయం
- ఓలా మాదిరిగా టీ హబ్ ద్వారా ఒక యాప్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

క్యాబ్ డ్రైవర్లు, ఫుడ్ డెలవరీ బాయ్ లు, ఆటో డ్రైవర్ల కోసం రూ.5 లక్షల యాక్సిడెంటల్ పాలసీ తీసుకురావడంతోపాటు రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. 4 నెలల క్రితం స్విగ్గి డెలివరీ బాయ్ కుక్క తరిమితే భవనం పై నుంచి పడి మృతి చెందిన ఘటనలో మృతుడి కుటుంబం వివరాలు సేకరించి సీఎం సహాయనిది నుంచి ఆ కుటుంబానికి రూ. 2 లక్షలు అందించాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారు. అదేవిధంగా క్యాబ్ డ్రైవర్ల కోసం ఓలా మాదిరిగా టీ హబ్ ద్వారా ఒక యాప్ ను అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. శనివారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో క్యాబ్ డ్రైవర్లు, ఫుడ్ డెలవరీ బాయ్ లు, ఆటో డ్రైవర్ల సమస్యలను తెలుసుకోవడానికి నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు లేవనెత్తిన అంశాలనుం పరిగణనలోకి తీసుకుంటుమన్నారు. సామాజిక రక్షణ కల్పించడంలో మా ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అసంఘటిత కార్మికుల ఉపాధి,

2

## తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జీగా దీపాదాస్ మున్షీ

తెలంగాణవీణ, హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్ కొత్త ఇంచార్జీగా దీపాదాస్ మున్షిని నియమించినట్లు పార్టీ అదిష్టానం ఆదేశాలుజారీ చేసింది. ప్రస్తుతం ఇన్‌చార్జీగా ఉన్న మాణిక్ రావ్ ఠాక్రేను తప్పిస్తూ , పశ్చిమ బెంగాల్ సీనియర్ నేత దీపాదాస్ మున్షీని తెలంగాణ ఇంచార్జీగా నియమించింది. పశ్చిమ బెంగాల్ సీనియర్ నేత ప్రియరంజన్ దాస్ మున్షీ సతీమణీ దీపాదాస్ మున్షీ, కాగా, ఇప్పటి వరకు తెలంగాణ



2

## ఉగ్రవాదుల చొరబాటు యత్నం అడ్డుకున్న ఆర్మీ

తెలంగాణవీణ, జమ్మూ:
అంతర్జాతీయ సరిహద్దు నుంచి దేశంలోకి చొరబడేందుకు ఉగ్రవాదులు చేసిన ప్రయత్నాన్ని భారత సైన్యం అడ్డుకుంది. ఆయుధాలు ధరించిన నలుగురు ఉగ్రవాదులు శుక్రవారం అర్ధరాత్రి జమ్మూలోని అక్నూర్ సెక్టార్ వద్ద సరిహద్దు దాటడానికి ప్రయత్నించారు. వీరిని గుర్తించిన సైనికులు కాల్పులు జరిపారు. కాల్పుల్లో ఒక ఉగ్రవాది అక్కడికక్కడే మరణించాడు. మిగతా

2



# హైదరాబాద్ బారీలో అగ్ని ప్రమాదం

తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని నాలుగు అగ్నిమాపక యంత్రాలతో మంటలా ర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆసుపత్రి భవనంలో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడుతుండటంతో సహాయక చర్యలకు ఆటంకంగా మారిందని అధికారులు తెలిపారు. అగ్ని ప్రమాద ఘటనతో అప్రమత్తమైన ఆసుపత్రి సిబ్బంది రోగులను బయటకు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. గ్యాస్ సిలెండర్ పేలుడే కారణమా? ఆసుపత్రి భవనంలోని ఆరో అంతస్తులో ఇక్కడ పనిచేసే నర్సులకు హాస్టల్ సౌకర్యం కల్పించారు. వీరికి వంట సదుపాయం లేక పోవడంతో ఇక్కడే వండుకుని భోజనం చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో సాయంత్రం 4 గంటలకు గ్యాస్ సిలెండర్ వెలిగించిన సమయంలో అది పేలి మంటలు వ్యాపించి ఉంటాయని అంచనా వేస్తున్నారు. కాగా, ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో దాదాపు 100 మంది నర్సులు భయంతో కిందకు పరుగులు తీశారు. ఇక, అగ్ని ప్రమాదాన్ని గుర్తించిన వెంటనే ఆసుపత్రి సిబ్బంది నలుగురు మహిళలు, ఇద్దరు చిన్నారులను బయటకు తీసుకొచ్చారు.



అయితే, ప్రమాదం జరిగిన సమయంలో ఎంత మంది రోగులు ఉన్నారనే విషయంపై ఆసుపత్రి యాజమాన్యం మౌనం వహిస్తోంది. అంకుర ఆసుపత్రి పరిసరాల్లో దట్టమైన పొగ అలముకోవడంతో భీతావహ పరిస్థితి నెలకొంది. అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది తెలిపారు.

# మేడారం జాతరకు జాతీయ హోదా కల్పించాలి



హోదా కల్పించాలని వినతి పత్రం అందించడం జరిగింది. అలాగే సమ్మక్క - సారలమ్మ తల్లుల ప్రతిమను అందించడం జరిగింది అని అన్నారు. కరోనా సమయంలో సీతక్క గారి సేవలకు గుర్తుగా రాష్ట్రపతి గారికి సీతక్క చీరను బహుకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పాల్గొన్నారు.

# రూ.5 లక్షల యాక్సిడెంటల్ పాలసీ

సామాజిక భద్రతకు చర్యలు తీసుకుంటామని రాహుల్ గాంధీ మాట ఇచ్చారు. ఆ క్రమంలో విధాన నిర్ణయం తీసుకుంటామన్నారు. ఇందుకోసం రాజస్థాన్ లో చేసిన చట్టాన్ని అధ్యయనం చేసి వచ్చే బడ్జెట్ సమావేశాల్లో సమర్థవంతమైన చట్టాన్ని ప్రవేశపెడతామని హామీ ఇచ్చారు. "సంస్థలు కూడా కేవలం లాభాపేక్ష మాత్రమే చూడకుండా.. కార్మికులు, ఉద్యోగుల సంక్షేమంపై దృష్టి పెట్టాలి. గివ్ అండ్ టేక్ పాలసీ ని పాటించని ఎంత పెద్ద సంస్థలపైనైనా చర్యలు తీసుకోవడానికి వెనుకాబోం. 4 నెలల క్రితం స్విగ్గీ బాయ్ కుక్క తరిమితే భవనం పై నుంచి పడి మృతి చెందాడు. అప్పటి ప్రభుత్వం వైపు నుంచి ఏదైనా సాయం అందిస్తారని ఆనాడు చూశా.. కానీ ప్రభుత్వం ఏమీ చేయలేదు. ప్రభుత్వాలు ఇలాంటి సంఘటనలు జరిగిన సమయంలో మానవత్వంతో వ్యవహరించాలి.



అందుకే ఆ కుటుంబం వివరాలు సేకరించి సీఎం సహాయనిధి నుంచి ఆ కుటుంబానికి రూ. 2 లక్షలు అందించాలని అధికారులకు ఆదేశాలు ఇస్తున్నా" అని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు ప్రజా పాలన గ్రామసభలు నిర్వహిస్తున్నాం అక్కడ దరఖాస్తుల్లో మీ వివరాలు అందించండని క్యాబ్ డ్రైవర్లు, ఫుడ్ డెలవరీ బాయ్ లు, ఆటో డ్రైవర్లకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. డిజిటల్, మాన్యువల్ ఏ రూపంలోనైనా దరఖాస్తులు ఇవ్వొచ్చు అన్నారు. ప్రతీ నాలుగు నెలలకు ఒకసారి గ్రామ సభలు నిర్వహిస్తాం. ప్రజా వాణిలో వచ్చిన దరఖాస్తులను అన్నింటినీ పరిష్కరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఏఐసీసీ సెక్రెటరీలు రోహిత్ చౌదరి, మన్సూర్ అలీ ఖాన్, మాధుయాష్కీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ తదితర నేతలు పాల్గొన్నారు.

# గుర్తింపు ఎన్నికల్లో ఐఎన్టియుసిని గెలిపించండి

### ఐ ఎన్ టి యు సి నాయకులు ఎండి రజాక్ విజ్ఞప్తి



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:**
సింగరేణిలో ఈనెల 27వ తేదీన జరిగే గుర్తింపు ఎన్నికల్లో భాగంగా శనివారం ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని మైన్స్, పి.వి.కే 5-షాఫ్ట్, గౌతమ్ ఖనీ ఓపెన్ కాస్ట్, ఏరియా వర్క్ షాప్, ఆర్.సి.హెచ్.పి, స్టోర్స్, జి.ఎం ఆఫీస్ నందు ఐ.ఎన్.టి యు.సి నాయకులు ఎండి రజాక్ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి ప్రచారం చేసి ప్రతి ఒక్కరిని కలిసి ఐఎన్టియుసి యూనియన్ గడియారం గుర్తుకు బ్యాలెట్ నెంబర్-4కు ఓటు వేయాల్సిందిగా ప్రతి ఉద్యోగిని అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శంకర్ నాయక్, ఆళ్ల మురళి తూము చౌదరి, గోపు కుమార స్వామి, చిలక రాజయ్య, చెరిపల్లి నాగరాజు, ఎస్కే గౌస్, శనిగరపు శంకర్, ఎం.డి సత్తార్ పాష, శనగరపు కుమార్, కే.సత్రాజ్, భీముడు, సకినాల సమ్మయ్య, చాట్ల రామారావు, పోశం శ్రీనివాస్, భరత్, రాజశేఖర్, చిరంజీవి, రమాకాంత్, అరికాల రమేష్, చిట్టి బాబు, కొమురయ్య, శంకర్ బాబు, భాను కమల్, ప్రవీణ్, దాసరి శ్రీనివాస్, కృష్ణమూర్తి, శంకర్, మధుసూదన్, జీదుల రవి, జగదీష్, జే.సదానందం, రమేష్, లక్ష్మయ్య, రామాచారి, పరశురాం, శ్రీనివాస్, రామ్ శంకర్, మోహన్ రావు, ఏడుకొండలు, నాగేశ్వరరావు, శ్రీనివాస్, శివ, ఓం ప్రకాష్, నాయకులు కార్యకర్తలు, ఉద్యోగులు, మిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

### ఉగ్రవాదుల చొరబాటు యత్నం అడ్డుకున్న ఆర్మీ

వారు వెనక్కి వెళ్లిపోయారు. అయితే చనిపోయిన ఉగ్రవాది మృతదేహాన్ని మిగిలిన ముగ్గురు తమ వెంటే వెనక్కి లాక్కెళ్లిపోయారని ఆర్మీ అధికారులు తెలిపారు. 'ఉగ్రవాదుల చొరబాటు ప్రయత్నాన్ని అడ్డుకున్నాం. నలుగురిలో ఒకరిని కాల్చి చంపాం. మిగిలిన ముగ్గురు చనిపోయిన ఉగ్రవాది మృతదేహాన్ని లాక్కెళ్లడాన్ని గమనించాం' అని ఆర్మీకి చెందిన వైట్‌నైట్ కార్ప్స్ ఎక్స్(ట్విటర్)లో తెలిపింది.

# ఇంద్రానగర్ పాఠశాలలో సెమీ క్రిస్మస్



తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి: లక్ష్మీదేవిపల్లి మండల శ్రీనగర్ కాలనీ గ్రామ పంచాయతీ ప్రాథమిక పాఠశాల ఇంద్రానగర్ కాలనీ నందు శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. సందర్భంగా చిన్నారి బాలబాలికలు ఏసుక్రీస్తు జననం గురించి వారి వేషాధారణతో వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనగర్ కాలనీ ఉప సర్పంచ్ లగడపాటి రమేష్ తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర అధ్యక్షులు సతీష్ ఎస్ఎంసి చైర్మన్ పాఠశాల హెచ్ఎం మేకల జ్యోతి రాణి తల్లిదండ్రులు

# తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జీగాదీపాదాస్ మున్షీ

కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీగా వ్యవహరిస్తూ వచ్చిన మాణిక్ రావు ఠాక్రేను గోవా-డయ్యూ డామన్ వ్యవహారాల ఇన్ చార్జీగా నియమించినట్లు వార్తలొచ్చాయి. అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని నెలల ముందు మహారాష్ట్ర మాజీ పీసీసీ అధ్యక్షుడు మాణిక్ రావ్ ఠాక్రేను తెలంగాణ ఇన్‌చార్జీగా ఏఐసీసీ నియమించింది. ఠాక్రేకు ముందు ఇన్‌చార్జిగా పని చేసిన మాణిక్ రావ్ ఠాకూర్.. అప్పటి పీసీసీ అధ్యక్షుడు, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని సీనియర్లు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఇక ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్ చార్జీగా మాణిక్ రావ్ ఠాకూర్ ను నియమించినట్లు తెలుస్తున్నది.యూపీ నూతన ఇన్చార్జిగా సీనియర్ నేత అవినాశ్ పాండే నియామకం:

**ప్రియాంక గాంధీని తప్పించిన కాంగ్రెస్ అధిష్ఠానం:**
ఇప్పటివరకు కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, యూపీ ఇన్చార్జిగా ఉన్న ప్రియాంక తాజాగా కేసీ వేణుగోపాల్ ఉత్తర్వులు యూపీ నూతన ఇన్చార్జిగా సీనియర్ నేత అవినాశ్ పాండే నియామకం ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ఇప్పటివరకు ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జిగానూ కొనసాగారు. తాజాగా, కీలక నియామకాలు చేపట్టిన కాంగ్రెస్ అధిష్ఠానం ప్రియాంక గాంధీని యూపీ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి బాధ్యతల నుంచి తప్పించింది. ఆమె స్థానంలో అవినాశ్ పాండేని యూపీ కాంగ్రెస్ ఇన్చార్జిగా నియమిస్తూ హైకమాండ్ ఉత్తర్వులు జారీ చేసింది. అవినాశ్ పాండే మహారాష్ట్రకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత. వృత్తి రీత్యా ఆయన న్యాయవాది. కాంగ్రెస్ పార్టీలో విద్యార్థి విభాగం నేతగా ప్రస్థానం మొదలుపెట్టి అంచెలంచెలుగా ఎదిగారు. 2010లో ఆయన రాజ్యసభకు కూడా వెళ్లారు.

# భద్రగిరిలో వైభవంగా.. ముక్కోటి ఏకాదశి ఉత్సవం

ఉత్తర ద్వారంలో భద్రాద్రి రామయ్య భక్తులకు దర్శనం

వైకుంఠ రాముడిగా భక్తులకు అనుగ్రహం

తిలకించి తరించిన భక్తజనం ఉత్సవాలు విజయవంతం పట్ల హర్షం

**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శనివారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా రామయ్య ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు జై శ్రీరామ్..జై జై.. శ్రీరామ్ అంటూ జయ జయధ్వానాలు చేశారు. వేదపండితులు ముక్కోటి విశిష్టతను వివరించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వీవీఐపీ, వీఐపీ సెక్టార్ లతో పాటు ఇతర సెక్టార్లలోని భక్తులు వేడుకను తిలకించారు. స్థానాచార్యులు భక్తులకు ముక్కోటి ఏకాదశి విశిష్టతను వివరించారు. అర్చకులు 108 ఒత్తులతో వెలిగించిన హారతినికి భక్తులు అందుకున్నారు. ఉత్తర ద్వారం దర్శనం తర్వాత ఉత్సవ మూర్తులను మాడ వీధుల్లో ఊరేగించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అన్ని ఏర్పాట్లు



చేశారు. ఎప్పటికప్పుడు యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ప్రతి సెక్టార్ లో ఏర్పాట్లు పర్యవేక్షణ కు జిల్లా అధికారులను, లైజన్ అధికారులను నియమించారు. బందోబస్తు ఏర్పాట్లును ఎస్పీ డాక్టర్ వినీత్ పర్యవేక్షించారు. వేడుకలకు ఉప ముఖ్యమంత్రి సతీమణి మల్లు నందిని బట్టి విక్రమార్క, భద్రాచలం, పినపాక, ఇల్లందు, అశ్వారావుపేట శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్ రావు, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, జారే ఆదినారాయణ, ఖమ్మం కలెక్టర్ విపి గౌతం దంపతులు, ఐటీడిఎ పిఓ ప్రతీక్ జైన్ దంపతులు, అదనపు కలెక్టర్లు డాక్టర్ రాంబాబు, మధుసూదన్ రాజు, ఎఎస్పీ పంకజ్ పరితోష్, దేవస్థానం ఈఓ రమాదేవి తదితరులు హాజరయ్యారు.

శ్రీమహావిష్ణువు అలంకారంలో...

గరుడ వాహనరూపుడైన రామచంద్రుడు భక్తులకు శ్రీమహావిష్ణువు అలంకారంలో దర్శనమిచ్చారు. అర్చ కులు స్వామివారికి విశేష ఆరాధన, శ్రీరామ పదాక్షరీ మంత్ర సంపుటిత అష్టోత్తర శతనామార్చన, చతుర్వే చాలు, గరుడ ప్రబంధాలు, ఇతిహాసాలు, శరణాగతి గజ్జగరుడ దండం, భక్తరామదాసు రచించిన దాశరథి శతకాన్ని పఠించారు. వైకుంఠ రాముడికి అష్టోత్తర శత హారతినిచ్చారు. భక్తరామదాసు కాలం నుంచి వస్తున్న సంప్రదాయం ప్రకారం భద్రాచలం తహసీల్దార్ శ్రీని వాస్ మూలవరులకు స్నపనం నిర్వహించారు.



గరుడ వాహనంపై శ్రీరామచంద్రమూర్తులు..

ఉత్తర ద్వారంలో భక్తులకు దర్శనమిచ్చిన అనంతరం వైకుంఠరాముడు తిరువీధి సేవకు తరలివెళ్లారు. చలువ చప్పర వాహనంపై పెరియాళ్వార్, నమ్మాళ్వార్, మరో వాహనంపై అందా కమ్మ వారు, హనుమత్ వాహనంపై లక్ష్మణస్వామి, గజవాహనంపై సీతమ్మ వారు, గరుడ వాహనంపై శ్రీరామచంద్రమూర్తుల తిరువీధి సేవ సాగింది. మేళతాళాలు, భాజా భజంత్రీలు, వేదమం త్రోచ్చారణ మధ్య శోభాయమానంగా సాగింది. రాపత్తు ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.

వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు విజయవంతం..

వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు విజయవంతం అయినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. అన్ని శాఖల అధికారులు సిబ్బంది సమన్వయంతో సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామి వారి తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం విజయవంత కావడం పట్ల భక్తులు ప్రజలు ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా నిర్వహించామని చెప్పారు. ఈ సందర్భంగా ఉత్సవాలు నిర్వహణలో జిల్లా యంత్రాంగానికి



సహకరించిన భక్తులకు పాత్రికేయులకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు కలెక్టర్ డాక్టర్ ప్రియాంక పేర్కొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మ్యాకల కనకయ్య ముదిరాజ్



**తెలంగాణ వీణ, (సిద్దిపేట్ జిల్లా క్రైమ్ ప్రతినిధి):** సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన చిన్న బోయిని శ్రీనివాస్ అనారోగ్యం తో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మర్కుక్ మండల బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు సిద్దిపేట జిల్లా మాదిరాజ్ సంఘం ఉప అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. స్థానికులు పాములపర్తి చిన్న బోయిని మల్లేష్ చిన్నబోయిని కృష్ణ చెక్కల రమేష్ మహేష్ తదితరులు ఉన్నారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలో కుత్బుల్లాపూర్ గ్రామం (వేణుగోపాల స్వామి ఆలయం), గోదారమ్స్ మరియు దుర్గయ్య ఎస్టేట్స్ లో వైకుంఠ ఏకాదశి సందర్భంగా వైకుంఠ ద్వారము ద్వారా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత సింహా రెడ్డి. ఈ కార్యక్రమంలో నార్లకంటి దుర్గయ్య, కృష్ణ, ప్రతాప్, పి సాయిలు, శంకర్, నందు గౌడ్, సందీప్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, శ్రవణ్, ఈశ్వర్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

## మల్లు నందినీని సత్కరించిన ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మిత్ర బృందం

**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని భట్టి విక్రమార్క ముక్కోటి దర్శనానికి శనివారం భద్రాచలం వెళ్తున్న సందర్భంగా ఆమెను కవి సినీగీత రచయిత గాయకులు సమాజసేవకులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ కొత్తగూడెం రైల్వే స్టేషన్ వద్ద మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతించి శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించి పూల బొకేతో శుభాకాంక్షలు తెలిపారు. ముక్కోటి దర్శనం శుభప్రదంగా జరగాలని ఆచార్య డాక్టర్ మద్దెల ఆకాంక్షించారు. నందిని భట్టి విక్రమార్కని స్వాగతించి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో అభ్యుదయ కళా సేవా సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ తో పాటు మాజీ జెడ్పిటిసి సభ్యులు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గిద్దపరం జ్యోతిరావు చుంచుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంతోటి పాల్



ప్రముఖ గాయకులు సింగరాప్ సింగరేణి అల్లిశంకర్ సినీ నటులు చిత్రపురి సొసైటీ సభ్యులు తాండూర్ ధనరాజ్ యువ నాయకులు అంతోటి రాజు దేవిలాల్ తదితరులు ఉన్నారు.

## కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**తెలంగాణ వీణ / వరంగల్ ప్రతినిది:** కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ పథకాలను లబ్ధిదారులకు పెళ్ళికి ముందే అందించెలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికను రూపొందిస్తున్నదని పరకాల ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం గీసుకొండ మండలంలోని కొనయమాకుల రైతు వేదికలో గీసుకొండ మండల పరిధిలోని 73 మంది లబ్దిదారులకు 7301168 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో కూడా గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని సంవత్సరం కాలం పట్టడమే నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని 100రోజులలో నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని పెళ్ళికి ముందే కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల



పంపిణీ చేసేలా కృషి చేస్తామని లబ్దిదారులు కూడా పెళ్ళికి ముందే ధరకాస్తు చేసుకోవాలని ఆయన కోరారు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకొని ఆర్థికంగా లబ్దిపొందాలన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు ఆధికారులు, సర్పంచ్ లు ఎంపిపి జడ్పిపి ఎంపిటిసిలు వార్డు మెంబర్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ధరణి అవకతవకలవల్లే భూతగాదాలు

- ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి
- అచ్చంపేట ఎమ్మెల్యే. డాక్టర్ వంశీకృష్ణ
- తెలంగాణ వీణ నాగర్ కర్నూల్

**తెలంగాణ వీణ, అచ్చంపేట:** ధరణి పోర్టల్ లో సమస్యల కారణంగా ఏర్పడిన భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు .శనివారం అచ్చంపేట అంబేద్కర్ ప్రజా భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజావాణిలో మొదటి దరఖాస్తును మన్ననూర్ గురుకుల పాఠశాలలో అనుమానస్పదంగా మృతి చెందిన నికిత కుటుంబం నుండి దరఖాస్తు తీసుకుని వారి కుటుంబానికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. నికిత సోదరుడికి ఔట్సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగ అవకాశం కల్పించే విధంగా కృషి చేస్తానని అన్నారు .దాదాపు 200 మంది వరకు ఎమ్మెల్యే కు వివిధ సమస్యలపై దరఖాస్తులను ఇచ్చారు. వచ్చే వారం నుండి అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు ప్రజావాణికి హాజరై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, అమ్రాబాద్ ఎంపీపీ శ్రీనివాసులు, కౌన్సిలర్ గౌరీ శంకర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్టియన్ మైనారిటీల ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి ఉంది

ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



తెలంగాణ వీణ/ వరంగల్ ప్రతినిధి: పరకాల నియోజకవర్గంలోని గీసుగొండ మండలం కొమ్మాల దస్రు తండాలోని బాప్టిస్ట్ చర్చిలో నిరుపేద క్రిస్టియన్ మైనారిటీలకు క్రిస్మస్ కానుకలు దుస్తులు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు చర్చికి వచ్చిన ఎమ్మెల్యే కు ఫాస్టర్లు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు అనంతరం ప్రార్దనలు చేసి దేవుని దీవెనలు అందించారు ఈ సందర్భంగా రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలతో ఉన్నారని అందుకే వివిధ శాఖల వారిగా సమీక్ష చేస్తున్నారని అన్నారు. అప్పుల కుప్పగా చేసిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు వాస్తవ పరిస్థితులను ప్రజలకు తెలియజేసేందుకు ముఖ్యమంత్రి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేశారని అన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు 70 వేల కోట్ల అప్పుతో ఉన్న రాష్ట్రాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నేడు సుమారు 7 లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా తెలంగాణను చేశారని పుట్టిన బిడ్డకు సుమారు రెండు లక్షల అప్పు వేసిన ఘనత కెసిఆర్ కుటుంబానికే దక్కుతుందని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు మెరుగుపరిచేందుకు అనేక ఆలోచన చేస్తున్నారని ఎన్ని ఇబ్బందులు ఉన్నా వంద రోజులలోగా ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామని మీరు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచినందుకు మీయూ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మీ ప్రతీ కోరికను నెరవేరుస్తామని రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.

## విద్యార్థులు చదువులో రాణించేందుకు చర్యలు

**ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్**

**తెలంగాణ వీణ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:**

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 60 ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఈ గ్రేడ్ సాధించిన పిల్లలను దృష్టిలో పెట్టుకొని అత్యుత్తమ ర్యాంకులతో పాస్ అయ్యే విధంగా ప్రత్యేకంగా స్టడీ మెటీరియల్ రూపొందించడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు. శనివారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు నిష్ణాతులైన ఉపాధ్యాయులచే రూపొందించిన సబ్జెక్టు టెక్స్ బుక్కులను తన చాంబర్లో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పదవ తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకొని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో, వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల నైపుణ్యాలను వెలికి తీసి పదవ తరగతిలో అత్యుత్తమ ర్యాంకులతో పాస్ అయ్యే విధంగా ఈ సబ్జెక్టు బుక్కులను రూపొందించడం జరిగిందని సంబంధిత హెచ్ఎంలు వార్డెన్లు తమ పరిధిలోని పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపి సబ్జెక్టు బుక్కులను చదివే విధంగా కృషి



చేయాలని ఏమాత్రం అశ్రద్ధ చేసిన సంబంధిత ఉపాధ్యాయులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ముఖ్యంగా ఈ గ్రేడ్ సాధించిన విద్యార్థిని విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అందుకు సంబంధిత డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని ఏసీఎంఓ ఏటీడీవో పర్యవేక్షణ చాలా పగడ్బందీగా ఉండాలని ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన పదవ తరగతి పరీక్షలలో గ్రేడ్ పడిపోయే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటినుండే స్టడీ అనేది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని విద్యార్థిని విద్యార్థులకు సబ్జెక్టు టీచర్లు పాఠాలు బోధించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణమ్మ, ఏసీఎంవో రమణయ్య, ఏటిడిఓ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వారా దర్శనానికి పోటెత్తిన భక్తులు

**తెలంగాణవీణ, కాప్రా:** ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని వైష్ణవ ఆలయాలు వద్ద భక్తుల పొటెత్తారు. శనివారం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ కంటెస్టెడ్ ఎమ్మెల్యేఅభ్యర్థి, పార్టీ సీనియర్ నాయకుడు మందముల పరమేశ్వర్ రెడ్డి కుషాయిగూడ శ్రీ పద్మావతి వెంకటేశ్వర దేవస్థానం లో ప్రత్యేక పూజలు చేశారు. చర్లపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాసుల పోచయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఉత్తర ద్వారం గుండా ఆలయంలోకి ప్రవేశించి గరుడ వాహనం పై కొలువుదీరిన వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ సిబ్బంది పరమేశ్వర్ రెడ్డికి స్వాగతం పలికి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించారు, అనంతరం తీర్థం, ప్రసాదాలు, వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, వైకుంఠ వాసుని కృపా కటాక్షాలు ప్రజలందరికీ లభించాలని ఆకాంక్షించారు. కరోనా లాంటి మహమ్మారి ప్రబలకుండా ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సంకూరి శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు బొజ్జ రాఘవరెడ్డి, పెద్ది నాగరాజు గుప్తా, తాళ్ల వెంకటేష్ గౌడ్, కొత్త అంజిరెడ్డి, గడ్డం యాదగిరి, సీనియర్ నాయకులు పెద్ది శ్రీనివాస్ గుప్తా, కాసుల సురేష్ గౌడ్, అల్లాదుర్గం శ్రీనివాస్, అమరాచారి, సింగిరెడ్డి వెంకట్రెడ్డి, పంజాల సంజయ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

**మౌలాలీ హెచ్ బీకాలనీలో:**

వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా హౌసింగ్ బోర్డు





డివిజన్ మంగాపురం కాలనీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు జల్గం వెంకటేష్ , పోలపాక అంజయ్య , శ్రీనివాస్ ముదిరాజ్ , పోలేగొని

# సేవ చేసే గుణాన్ని అలవర్చుకోవాలి

### సెమీ క్రిస్మస్ వేడుకల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక

**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:**

ఐడిఓసి కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల పాల్గొన్నారు. ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమక్షంలో సెమి క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. సెమీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కలెక్టర్ కేక్ కట్ చేసి జిల్లా ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రీస్తు జన్మించిన రోజును క్రిస్టమస్ పండుగగా ప్రజలు ఎంతో సంతోషంగా ఆనందంగా భక్తిశ్రద్ధలతో వేడుకలు చేసుకుంటారని చెప్పారు. అభివృద్ధిలో మన జిల్లా ఆదర్శవంతంగా నిలవాలని ప్రభువు ఆశీస్సులు ప్రతి కుటుంబంపై సమృద్ధిగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు కలెక్టర్ చెప్పారు. మన జిల్లా అభివృద్ధి పదంలో పయనించాలని ప్రజలు సుఖ శాంతులతో ఆయురారోగ్యాలతో జీవించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రభుత్వం క్రిస్మస్ వేడుకలు నిర్వహించాలని



ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. ఆ క్రమంలోనే అన్ని శాఖల జిల్లా అధికారులు సిబ్బందితో నేడు సెమి క్రిస్మస్ వేడుకలు నిర్వహించినట్లు చెప్పారు. ప్రభుత్వ మార్గదర్శకాలు మేరకు జిల్లాలోని ఐదు నియోజకవర్గాలలోని నిరుపేదలకు క్రిస్మస్ బహుమతులు అందచేస్తున్నట్లు చెప్పారు. రానున్న నూతన సంవత్సరంలో లక్ష్యాలను సాధించుటలో సమిష్టి కృషి చేయాలని అర్హులైన పేదల దరికి చేర్చి వారి జీవితాల్లో అభివృద్ధి వెలుగులు నింపాలని చెప్పారు. ప్రతి ఒక్కరు జీసస్ జివితాన్ని ఆదర్శంగా తీసుకుని శాంతి మార్గంలో నడవాలని చెప్పారు. ఇతరులకు సహాయం సేవ చేసే గుణాన్ని అలవరుచుకొని నవ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. అనంతరం సిబ్బంది వివిధ శాఖల ఉద్యోగులకు కేక్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డాక్టర్ రాంబాబు, మధుసూదన్ రాజు, జడ్పి సీఈఓ విద్యాలత, మైనార్టీ సంక్షేమ అధికారి సంజీవరావు, డిఆర్వో రవీంద్రనాథ్, ఎస్సీ అభివృద్ధి అధికారి అనసూర్య, ఉపాధి కల్పనాధికారి విజేత, ఇంటర్మీడియట్ అధికారి సులోచన రాణి, వైద్యాధికారి డాక్టర్ శిరీష, డిసిఓ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బిఈ భీమ్లా, ఇరిగేషన్ అధికారి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుస్తాం..
జనరల్
NEWS


## మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన పరకాల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**తెలంగాణ వీణ / వరంగల్ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో మొన్న జరిగిన ఎన్నికలలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎవరి నియోజవర్గంలో వారి యొక్క అభ్యర్థిని గెలిపించుకోవడం కొరకు చిన్న కార్యకర్తల నుండి రాష్ట్ర నాయకుల వరకు కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు కష్టపడి వారి వారి నియోజకవర్గాల్లో అభ్యర్థులను గెలిపించుకోవడం ప్రతి ఒక్క కార్యకర్తపై భారం పడింది ప్రతి కార్యకర్త వల్లే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జరిగింది ఇది ఎలా ఉంటే వరంగల్ జిల్లాలో కొండా సురేఖ మురళీధర్ రావు తెలియని వ్యక్తులు ఉండరు శాయంపేట నియోజవర్గంలో కొండా సురేఖ ఎమ్మెల్యే గెలుపొందారు అలాగే పరకాల నియోజవర్గంలో రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు వైయస్ రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో మంత్రి పదవి దక్కించుకున్నారు అలాగే గత కొన్ని సంవత్సరాల క్రితం వరంగల్ తూర్పులో ఎమ్మెల్యేగా విజయం సాధించారు మొన్న జరిగిన ఎన్నికలలో ఊహించని రీతిలో అత్యధిక మెజార్టీతో విజయం సాధించారు రేవంత్ రెడ్డి నాయకత్వంలో అటవీ శాఖ, దేవాదాయ శాఖ మంత్రి గా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఉమ్మడి జిల్లా మండలాలు అధ్యక్షులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చి మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు ను పరకాల కాంగ్రెస్ పార్టీ యూత్ పట్టణ అధ్యక్షుడు మచ్చ సుమన్ పరకాల మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హన్మకొండ రాంనగర్ లో మంత్రి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలుపుతూ సంతోషం వ్యక్తంచేశారు ఈ కార్యక్రమంలో పరకాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు



## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యేకే అర్ నాగరాజు దంపతులు

తెలంగాణ వీణ/ వరంగల్ ప్రతినిధి: శనివారం వరంగల్ లోని భద్రకాళి అమ్మవారి ఆలయంలో నూతనంగా వర్ధన్నపేట శాసనసభ్యునిగా నియమితులై మొట్టమొదటిసారిగా భద్రకాళీ అమ్మవారిని ఆలయానికి విచ్చేయడంతో ఆలయ అర్చకులు పూర్ణకుంభం స్వాగతం పలికిన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందిన తదనంతరం వేదా పండితులు ఎమ్మెల్యే గారి దంపతులకు ఆశీర్వచనం చేసి అమ్మవారి చిత్రపటాన్ని వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపిఎస్ అధికారి కే అర్ నాగరాజు దంపతులకు అందజేయడం జరిగింది



## క్రైస్తవులకు క్రిస్మస్ కానుక అందజేసిన మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు




తెలంగాణ వీణ/ వరంగల్ ప్రతినిధి: వరంగల్ పోచమ్మ మైదాన్ ఎల్బీ నగర్ లోని అబ్బాస్ ఫంక్షన్ హాల్ లో శనివారం జరిగిన క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొని క్రిస్టియన్ సోదరులకు క్రిస్టమస్ బహుమతులను అందజేసిన రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ క్రిస్టమస్ పండుగను పురస్కరించుకొని క్రిస్టియన్ సోదరీమణులకు క్రిస్టమస్ గిఫ్ట్ ప్యాకెట్స్ పంపిణీ చేసారు. అనంతరం కేక్ కట్ చేసి, క్రిస్టియన్ సోదరి సోదరి మనులకు ముందస్తుగా క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియ చేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రిష్టమస్ సందర్భంగా పేదలకు క్రిస్మస్ కానుకలు పంపిణీ చేయాలని ఆదేశించారు అందులో భాగంగా ఈ రోజు క్రిస్మస్ కానుకలు పంపిణీ చేయడం చాలా అనందకరంగా ఉంది. నేను ఎల్లప్పుడూ క్రైస్తవ సమాజానికి ఎంతో రుణపడి ఉంటానని ఎన్నికల్లో తనకోసం గెలుపు కోసం శ్రమించి ప్రార్థనలు నిర్వహించారు నేను ప్రతి చర్చికి వచ్చినప్పుడు ఇక్కడ ప్రజలు నన్ను చాల ఆదరించారు దేవుడి కృప వలన ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, ప్రతి ఒక్కరు ఎంతో పవిత్రంగా భావించే క్రిస్మస్ పండుగను అంగరంగ వైభవంగా జరుపుకోవాలని, ఆ ఏసుక్రీస్తు దీవెనలు ఎల్లపుడు మనతో ఉండాలని మీ ఇంట ఆనందాలు నిండాలని కోరుకుంటూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేసారు కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి పేద వారికీ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య డిప్యూటీ కమిషనర్ 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేందర్ కుమార్ సీనియర్ నాయకులు నల్లగొండ రమేష్ నవీన్ రాజు 21వ డివిజన్ అధ్యక్షుడు కొమ్ముల సందీప్ కుమార్ డివిజన్ కార్పొరేటర్ల డివిజన్ అధ్యక్షులు గొరంటాల రాజు మారేడు నర్సయ్య వివిధ సంఘాల పోస్టర్స్. సంఘ పెద్దలు క్రైస్తవ సోదరి సోదరులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు

# అభివృద్ధిలో సింగరేణి

## సింగరేణి డైరెక్టర్(పా) బలరాం

## ఘనంగా సింగరేణి డే వేడుకలు



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** అభివృద్ధిలో సింగరేణి కంపెనీ దూసుకుపోతుందని సింగరేణి డైరెక్టర్(పా) బలరాం అన్నారు. శనివారం సింగరేణి ప్రకాశం స్టేడియంలో ఏర్పాటు చేసిన సింగరేణి ఆవిర్భావ దినోత్సవ సంబరాలను డైరెక్టర్ బలరాం జెండా ఆవిష్కరణ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మన సంస్థ అన్ని రంగాల్లోనూ ఉన్నత స్థాయికి చేరుకుందన్నారు. గత ఏడాది సింగరేణి చరిత్రలోనే అత్యధికంగా 671 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అలాగే 667 లక్షల టన్నుల బొగ్గురవాణా చేసినట్లు తెలిపారు. చరిత్రలోనే అత్యధికంగా 33,000 కోట్ల టర్నోవరు సాధించడంతో పాటు రికార్డ్ స్థాయిలో 2,222 కోట్ల రూపాయల లాభాలను కూడా గడించడం జరిగిందన్నారు. ఇదంతా సింగరేణి అధికారులు ఉద్యోగుల సమష్టి కృషి వల్లే సాధ్యమైందని పేర్కొన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని గత ఏడాది సింగరేణి కార్మికులందరికీ సంస్థ సాధించిన లాభాల్లో 32 శాతం లాభాల వాటా బోనస్ గా పంపిణీ చేయడం జరిగిందన్నారు. నేటి పోటీ మార్కెట్లో నిలదొక్కుకోలేక అనేక ప్రభుత్వ రంగ సంస్థలు మూతపడుతున్నాయని తెలిపారు. కానీ మన సంస్థ మాత్రం లాభాలను గడిస్తూ సంక్షేమం పెంచుకుంటూ కొత్త గనులు ప్రారంభించుకుంటూ ఇతర ప్రాంతాలకు సైతం విస్తరిస్తూ ముందుకు పోతుందని స్పష్టం చేశారు. దేశ విద్యుత్ అవసరాలు రోజురోజుకీ పెరిగిపోతున్న నేపథ్యంలో ఒక బాధ్యత గల ప్రభుత్వ సంస్థగా మనం ఎంతో అంకితభావంతో పనిచేస్తూ విద్యుత్ సంస్థలకు ఎటువంటి బొగ్గు కొరత రాకుండా బొగ్గును సరఫరా చేస్తున్నామని వివరించారు. కరోనా సమయంలో కూడా వినియోగదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా బొగ్గును సరఫరా చేసి వారి విశ్వాసాన్ని పొందగలిగామని పేర్కొన్నారు. పోటీ మార్కెట్లో మన సంస్థ నిలబడాలంటే మనకు గట్టి ఆర్థిక పునాదులు ఉండాలని తెలిపారు. కేవలం బొగ్గు ఉత్పత్తి పైనే ఆధారపడకుండా వ్యాపార విస్తరణ చర్యగా థర్మల్ విద్యుత్తు ఉత్పత్తి రంగంలోకి అలాగే సోలార్ విద్యుత్తు ఉత్పత్తి రంగాల్లోకి కూడా అడుగుపెట్టామని చెప్పారు. ఈ విధంగా బొగ్గుతో పాటు థర్మల్, సోలార్ విద్యుత్తు రంగాల్లోకి అడుగుపెట్టిన మొట్టమొదటి సంస్థగా మన సింగరేణి సంస్థ దేశ బొగ్గు పరిశ్రమల చరిత్రలో నిలిచిపోతుంది. మంచిర్యాల వద్ద మనం నెలకొల్పిన 1,200 మెగావాట్ల సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ప్రారంభం నుంచే అత్యుత్తమ పనితీరుతో దేశంలో ప్రభుత్వ సంస్థలు నిర్వహిస్తున్న థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో నెంబర్ వన్ గా నిలుస్తుందన్నారు. ముఖ్యంగా రాష్ట్ర విద్యుత్తు అవసరాలు తీర్చడంలో తమ వంతుగా ఇప్పటి వరకు సుమారు 60 వేల మిలియన్ యూనిట్ల విద్యుత్తును అందించిందని తెలిపారు. సంస్థ సాధిస్తున్న లాభాల్లో దాదాపు ప్రతి ఏటా 400 నుండి 500 కోట్ల రూపాయలను సమకూర్చుతోంది. మరో 800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ థర్మల్ ప్లాంట్ ఏర్పాటు దిశగా ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు.

**ఆకట్టుకున్న సింగరేణి స్టాల్స్...**

సింగరేణి డే సందర్భంగా ప్రకాశం స్టేడియంలో వివిధ డిపార్ట్మెంట్లకు చెందిన సింగరేణి స్టాల్స్ సందర్శకులను ఆకట్టుకున్నాయి. స్టాల్స్ ను డైరెక్టర్ బలరాం సందర్శించి నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్లు జీఎంలు ఉద్యోగులు, ఉద్యోగస్తుల కుటుంబ సభ్యులు కార్మికులు కార్మికుల కుటుంబ సభ్యులు జిల్లా ప్రజలు పాల్గొన్నారు.

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోర్టులో లోక్ అదాలత్

### 2351 కేసుల పరిష్కారం



తెలంగాణవీణ, కాప్రా బీ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోర్టు ఆవరణలో లోక్ అదాలత్ నిర్వహించారు. వివిధ కోర్టుల న్యాయ మూర్తులు, న్యాయ వాదుల సమక్షంలో 2351 కేసులు పరిష్కరించారు. కక్షిదారులు పరస్పర రాజీ కుదుర్చుకొని సత్వర న్యాయం పొందేందుకు లోక్ అదాలత్ ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి శ్రీ బి.ఆర్ మధుసూదన్ రావు సూచించారు. ఈ నెల 30వ తేదీన జరగ బోయే జాతీయ లోక్ అదాలత్ ను పురస్కరించుకొని ముందస్తుగా జిల్లా కోర్ట్ ఆవరణలో వివిధ కోర్టుల న్యాయ మూర్తులు న్యాయ వాదుల సమక్షంలో ప్రీ లోక్ అదాలత్ నిర్వహించామనీ, ఈ లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా 2351 కేసులకు పరిష్కారం లభించిందన్నారు. లోక్ అదాలత్ లో అదనపు జిల్లా న్యాయ మూర్తి జె.విక్రమ్ అధ్యక్షత వహించగా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, మేడ్చల్ మల్కాజిగిరి ఇంచార్జి కార్యదర్శి మహేష్ నాథ్, న్యాయ మూర్తులు అరుణ్ తేజ్,దేవి మానస, చిరాగ్ మెహతా, లక్ష్మి కళ డీసీపీ జానకి అడిషనల్ డీసీసీ ఎన్.వెంకటరమణ కుషాయిగూడ ఏసీపీ వీంధర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వస్తువు కొనుగోలు చేస్తే రసీదు తీసుకోండి

### జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు



తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:
వస్తువు కొనుగోలుకు రశీదు తప్పనిసరి అని వినియోగ దారులు ఏ వస్తువు కొన్నా తప్పనిసరిగా రశీదు (బిల్) పొందాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు తెలిపారు. శనివారం ఐడిఓసిలోని అదనపు కలెక్టర్ కార్యాలయంలో 37వ జాతీయ వినియోగ దారుల దినోత్సవం నిర్వహించారు. వస్తువు వినియోగంలో ప్రతిఒక్కరు సమానులేనని ప్రతి వస్తువు కొనుగోలుకు తప్పనిసరిగా రశీదు పొందాలన్నారు. రశీదు ఉన్నప్పుడే ప్రశ్నించ గలుగుతామన్నారు. అంతేగాక ఇబ్బందులు ఉండవని అవసర మైతే కేసు పెట్టవచ్చునన్నారు. వినియోగ దారుల హక్కులను కాపాడేందుకు విస్తృత ప్రచారంతో పాటు అవగాహన కల్పించేందుకు చర్యలు కూడా తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రవీంద్రనాథ్, జిల్లా పౌరసరఫరాల అధికారి రుక్మిణి, జిల్లా మేనేజర్ త్రినాథ్ బాబు, తూనికల కొలతల అధికారి మనోహర్ వినియోగదారు హక్కుల కమిటీ సభ్యులు బాలు, రగుమాచారి తదితరులు పాల్గొన్నారు.



## గడప గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరవేస్తాం

### సర్వమతాల సంక్షేమనే లక్ష్యం
### సుఖ సంతోషాలతో క్రిస్టమస్ జరుపుకోవాలి
### కానుకల పంపిణీలో ఎమ్మెల్యే కూనంనేని

తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి: చట్టసభలో ప్రజా గొంతుక వినిపించాలని ఆకాంక్షతో ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గ జనం పక్షాన గళం విప్పుతానని కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు పునరుద్ఘాటించారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా కొత్తగూడెం పట్టణ పరిధిలోని అంబేద్కర్ భవన్ నందు శనివారం ఏర్పాటు చేసిన క్రిస్మస్ కానుకల పంపిణీ కార్యక్రమానికి అయన ముఖ్య అతిధిగా హాజరై నిరుపేద క్రైస్తవ కుటుంబాలు పండుగ కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలతోపాటు ఎన్నికల మేనిఫెస్టోలోని అంశాలు పథకాలు ప్రతి గడపకు చేరేవిధంగా కృషి చేస్తానని అన్నారు. సర్వమతాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేయాల్సిన అవసరం ఉందని అందుకోసం తన వంతు సహకారాన్ని అందిస్తానని అన్నారు. పండుగల సమయంలో పేద క్రిస్టియన్ ముస్లిం



హిందూ కుటుంబాలకు కానుకలు పండుగ సామాగ్రి అందజేయడంతోనే సరిపెట్టుకోవద్దని వారి జీవన స్థితిగతుల్లో మార్పు తెచ్చే చర్యలు చేపట్టాలని కోరారు. పేద క్రిస్టియన్ కుటుంబాలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగను సుఖసంతోషాలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కానుకల పంపిణీ కార్యక్రమంలో జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఎంపిపి బాదావత్ శాంతి, ఆర్డీవో శిరీష, ఎమ్మార్వో పుల్లయ్య, మైనార్టీ ఈడీ సంజీవరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, ప్రసాద్, ధర్మరాజు, నాయకులు వాసిరెడ్డి మురళి, కూసపాటి శ్రీను, మంద హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## 20వ డివిజన్ కార్పొరేటర్ అధ్వర్యంలోని కొండా సురేఖ మురళీధర్ రావుకు శుభాకాంక్షలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు

తెలంగాణ వీణ/ వరంగల్ ప్రతినిధి:
వరంగల్ జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎవరి నియోజవర్గంలో వారి యొక్క అభ్యర్థిని గెలిపించుకోవడం కొరకు కార్యకర్త నుండి రాష్ట్ర నాయకుల వరకు కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు కష్టపడి వారి వారి నియోజకవర్గాల్లో అభ్యర్థులను గెలిపించుకోవడం ప్రతి ఒక్క కార్యకర్తపై భారం పడింది, ప్రతి కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు వంటివారు ,ఇది ఎలా ఉంటే వరంగల్ జిల్లాలో కొండా సురేఖ మురళీధర్ రావు తెలియని వ్యక్తులు ఉండరు,శాయంపేట నియోజవర్గంలో నుండి పరకాల నియోజకవర్గంలో అలాగే వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కొండా సురేఖ ఎమ్మెల్యే గెలుపొందిచారు మొన్న జరిగిన ఎన్నికలలో ఊహించని రీతిలో అత్యధిక మెజార్టీతో విజయం సాధించారు రేవంత్ రెడ్డి నాయకత్వంలో అటవీ శాఖ, దేవాదాయ శాఖ మంత్రి గా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మొట్టమొదటి సారిగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని అడుగు పెట్టారు ఈ సందర్భంగా వివిధ డివిజన్ కార్పొరేటర్లు అధ్యక్షులు మాజీ కార్పొరేటర్లు మాజీ డివిజన్ అధ్యక్షులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చి మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు ను 20వ డివిజన్



కార్పొరేటర్ గుండేటి నరేందర్ కుమార్ ఆధ్వర్యంలో హన్మకొండ రాంనగర్ లో మంత్రి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో 20వ డివిజన్ నాయకులు గొరంటాల రాజు సీరియర్ నాయకులు బాలరాజు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు

## మాజీ ఎమ్మెల్సీకొండామురళీను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**తెలంగాణ వీణ/ వరంగల్ ప్రతినిధి:**

వరంగల్ తూర్పు 34వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు కన్నెజు లావణ్య వంశీ మాజీ ఎమ్మెల్సీ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొండా మురళి ను మర్యాదపూర్వకంగా హనుమకొండ రాంనగర్ లోని వారి స్వగృహంలో కలిశారు వరంగల్ తూర్పు లో కొండా సురేఖ అత్యధిక మెజారిటీతో గెలిచి మంత్రి పదవి సాధించడం పట్ల వరంగల్ తూర్పు ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారు వరంగల్ తూర్పు లో కొండా దంపతుల మార్క్ అభివృద్ధి మళ్లీ మనం చూడబోతున్నాం ఈ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందుతుందని కొండా దంపతులు గతంలో లాగా ఈ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ముందు స్థానంలో ఉంచుతారని 34 వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు వంశీ లావణ్య అన్నారు కొండా మురళి వరంగల్లో అడుగుపెట్టగానే భూకబ్జాదారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి నిరుపేదలకు అన్యాయం చేసి కోట్ల రూపాయలు సంపాదించిన అవినీతి పరులను కాంగ్రెస్ గవర్నమెంట్ వదిలిపెట్టదని అన్నారు

